క్లుప్తంగా

ప్రశాంతంగా రేషన్ డీలర్ల ఎంపిక పరీక్ష



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ : మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 రేషన్ దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకుగాను ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పరీక్షను నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ పరిశీలించారు. 30 దుకాణాలకు 336మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 305 మంది హాజరై 31మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏఓ శ్రీనివాస్శర్మ, తహసీల్దార్లు సంతోష్కిరణ్, సురేష్, డీటీలు రజినీకాంత్, జావెద్తోపాటు సీనియర్ అసిస్టెంట్ మతిన్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, వన్టౌన్ ఏఎస్ఐ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రైతు ముగింట్లో శాస్త్రవేత్తల' సదస్సు

నిడమనూరు : రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల సదస్సు నిడమనూరు రైతు వేదికలో సోమవారం నిర్వహించనున్నట్లు వ్యవసాయ విస్తరణాధికారి విజయచంద్ర తెలిపారు. ప్రధానంగా వరి సాగులో రైతులకు సలహాలు, సూచనలు అదజేయనున్నట్లు తెలిపారు. వేసవి దుక్కల నుంచి విత్తన ఎంపిక, సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తారు. సదస్సుకు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్తలు సదస్సుకు రానున్నారు.

జోరుగా నల్ల మట్టి రవాణా



నల్లమట్టిని తరలిస్తున్న టిప్పర్

చింతపల్లి : హైదరాబాద్ నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై రెండు రోజుల నుంచి నల్లమట్టి రవాణా రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా సాగుతుంది. దేవరకొండ మండలం పర్వతాలు చెరువు నుంచి అనుమతుల పేరుతో తెల్లవారుజామున 5గంటల నుంచి మధ్య రాత్రి 3గంటల వరకు చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు, గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు జోరుగా నల్లమట్టి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరలించాలని నిబంధులు ఉన్నప్పటికీ మైనింగ్, ఐబీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రాత్రి, పగలు నల్లమట్టి తరలి పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పరిమితికి మించి వాహనాలలో నల్ల మట్టి తరలిస్తున్న ఆర్టీఏ, పోలీస్ అధికారులు స్పందించకపోవడం శోచనీయమని ఆరోపిస్తున్నారు.

మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



నగదు, పాస్బుక్ అందజేస్తున్న ఆటో డ్రైవర్

కొండమల్లేపల్లి : దేవరకొండ మండలంలోని అంబటివాని గూడెంకు చెందిన దయాకర్ శనివారం దేవరకొండ పట్టణంలో తన ఊరికి వెళ్లడానికి ఆటో ఎక్కాడు. దిగేటప్పుడు తనవెంట తెచ్చుకున్న రూ.40వేలు, భూమి పాస్బుక్ను ఆ ఆటోలో మర్చిపోయాడు. వెంటనే ఇది గమనించిన ఆటో డ్రైవర్ కొర్ర భీం సింగ్ నాయక్ దయాకర్ను పిలిచి తను మర్చిపోయిన రూ.40వేలను, పాస్బుక్ను ఆటో డ్రైవర్ల సమక్షంలో దయాకర్కు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి

గరిడేపల్లి : యువత క్రీడలపై దృష్టి సారించాలని, గెలుపు ఓటములతో జీవిత సత్యాలను మనోధైర్యాన్ని సంపాదించుకోవచ్చని హుజూర్నగర్ సీఐ చరమందరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆటలతో మానసిక ఉల్లాసమే కాకుండా సృజనాత్మకమైన శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చలికంటి నరేష్, ట్రైనీ ఎస్ఐ సురేష్రెడ్డి, రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు, క్రీడా నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌలు భూములకు రెక్కలు

- ఎకరానికి రూ. 12వేల నుంచి రూ. 15వేలు
- పత్తి ధర పెరగడం, దిగుబడి అనుకూలించడం
- భూ యజమానుల నుంచి ముందస్తు ఒప్పందం



రైతులు సిద్ధం చేసుకున్న దుక్కులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఎకరం... రెండు ఎకరాల భూమి ఉన్న రైతులు కొందరు... ఏటా కౌలుకు తీసుకుకొని సాగుచేసే వారు మరికొందరు. ఖరీఫ్కు సమయం దగ్గర పడుతుండటం..ప్రస్తుతం అడపదడప వర్షాలు కూడా పడుతుండటంతో రైతులు గ్రామాల్లో పొలం పనులు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. కొద్దో గొప్ప సొంత భూమి ఉండి, వ్యవసాయమే ఆధారంగా చేసుకొని జీవిస్తున్న రైతులు ఉన్న దానితో పాటు కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. రెండేళ్లుగా పత్తి పంట సరిగ్గా దిగుబడి లేకున్నప్పటికీ వారి జీవనాధారమే వ్యవసాయం కావడంతో నష్టం వచ్చినా సాగు చేయక తప్పడం లేదని రైతులు పేర్కొంటున్నారు. దీంతో పత్తిని సాగు చేసేందుకు కౌలు భూముల గురించి యజమానుల వద్దకు రైతులు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా యజమానులు గతంలో కంటే రెట్టింపు ధరలు చెబుతున్నారు. గతంలో ఎకరాకు రూ. 8వేల నుంచి రూ.10వేల వరకు ఉన్న కౌలు ధర పది వేయిల వరకు ఉన్న కౌలు ధర ప్రస్తుతం రూ. 12వేల నుంచి రూ. 15వేల వరకు పలుకుతోంది. నీటి సౌకర్యం ఉన్న భూములు రూ. 15వేల పై మాటే. జూన్ నెల నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండటంతో ముందస్తుగానే ఒప్పందాలు చేసుకొని నగదును చెల్లిస్తున్నారు. ఇప్పటికే ఒప్పందం చేసుకున్న వారు ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి పత్తి మొక్కలను ట్రాక్టర్ల ద్వారా తొలగిస్తున్నారు.

పత్తిసాగే అధికం

మండలంలో ఎర్రరేగడి, నల్లరేగడి భూములు అధికం. నాన్ ఆయకట్టు కావడంతో ఇక్కడ అధిక మొత్తంలో పత్తి పంటను సాగవుతుంది. ఆ తరువాత బోరు, బావుల ద్వారా నీటి వసతి ఉన్న రైతులు మిర్చి పంటలను సాగు చేస్తారు. అన్ని రకాల పంటలకు అనువైన నేలలు ఉన్నప్పటికీ నీటి వసతి లేకపోవడంతో వర్షాధార పంట అయిన రైతులు మొగ్గు చూపుతారు. దీనికి తోడు పత్తిలో అంతర పంటగా కంది పంటను కూడా సాగవుతుంది. కొంత వరకు వర్షాభావ పరిస్థితులు తలెత్తినా తట్టుకొనే అవకాశం ఉంటుండటంతో లాభాలు రాకపోయినప్పటికీ నష్టం చేకూరదనే ఉద్దేశ్యంతో రైతులు ఈ పంటలకు సాగుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఈ ఏడాది కౌలు రూ, 15వేలు



నాకు ఉన్న ఐదు ఎకరాల సొంత భూమితో పాటు మరో ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న. పోయిన ఏడాది ఎకరానికి రూ. 9వేలు చెల్లించి పత్తి పంటను సాగు చేసిన. వర్షాలు అనుకూలంగా పడటం, ధర కూడా మంచిగా ఉండటంతో కొంత వరకు అప్పులు తీరాయి. ఈ ఏడాది ఎకనాకి రూ. 12వేలు ముందుగానే చెల్లించాలని అనడంతో తప్పని పరిస్థితుల్లో సాగుకు ముందుగానే రూ. 60వేలు చెల్లించాను.

కొర్ర నాగేష, రైతు, చక్కోలంతండా

అందరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్

హాలియా : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకొని భక్తిభావం వైపు నడవాలని సాగర్ ఎమ్మెల్యే జయవీర్రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి, లక్ష్మణ, శ్రీ గణపతి, శ్రీ శివ స్వామి దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్తో పాటు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రెడ్డి, వికారాబాద్ సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ రావుల చినభిక్షం యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాంబాబు యాదవ్, నాయకులు గౌనీ రాజా రమేష్ యాదవ్, దిలీప్కుమార్రెడ్డి, సతీష్రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఎమ్మెల్యే

మౌలిక వసతుల కల్పనలో పాలకులు విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో తాగునీరు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తాగునీటిని కొనుగోలు చేసి తాగుతున్నారన్నారు. డ్రైయినేజీ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐ పేదల పక్షాన పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు గ్రామాల్లో మౌలకి వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, రాంపంగు బిక్షం, స్వామి, కోటమ్మ, లీలమ్మ, సైదమ్మ, వెంకటయ విజే, లక్ష్మమ్మ, మస్తాన్, సంధ్య, తులసి, నాగు, చింటు, బిక్షమమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణ మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ప్రధాన డ్రెయినేజీ కాల్వలో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని, మొక్కలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొన్నేళ్లుగా మున్సిపల్ నిధుల్లో ప్రతిఏటా రూ.లక్షల కాల్వ శుభ్రానికి మంజూరు చేశారు కాని వాటిలో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. గ్రేడ్-1గా ఉన్న మిర్యాలగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి మాత్రం చాలా వెనకబడి ఉందని, త్వరలో వీటన్నింటికి తగిన పరిష్కారం చేసి మిర్యాలగూడ మున్సిపాలిటీని మార్గదర్శకంగా తీర్చిదిద్దుతానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి గొప్ప గుర్తింపు సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్బోర్డు కాలనీలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఉచిత వాలీబాల్ కోచింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో స్నేహభావం, మానసిక ప్రశాంతతోపాటు శారీరక దారుఢ్యం అలవడుతుందన్నారు. క్రీడల్లో రాణించి మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు టీషర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో వైద్య సేవలందించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సామాజిక బాధ్యతతో రోగులకు వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగుల వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించకపోయినా.. డ్యూటీ సమయంలో ఆస్పత్రిలో లేకున్నా.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డెలివరీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ప్రధాన డ్రెయినేజీ కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అర్బన్: ఏరియా ఆస్పత్రిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

చింతపల్లి : గ్రామ స్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)ని బలోపేతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడియ గౌరారంలో గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కలిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బాధ మల్లేశ్, సహాయ కార్యదర్శిగా జక్కుల లింగం, నారిమళ్ల క్రిస్టఫర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయక కార్యదర్శి అంజల్ రావు, జక్కుల సత్తయ్య, వరికుప్పల రామకృష్ణ, జక్కుల మల్లేష్, రాములు, పాపయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉజ్జిని యాదగిరి రావు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఉమ్మడి శ్రీనివాస్రెడ్డి

త్రిపురారం : మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన కంచి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యతో మృతిచెందింది. దీంతో ఆదివారం మృతురాలు సత్తెమ్మ కుటుంబ పేదరికంలో ఉందని తెలుసుకున్న జీహెచ్ఎంసీ అల్వాల్ డిప్యూటీ కమిషనర్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో ఆమె ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. నీలాయిగూడెంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా, అకాల మరణం పొంది ఆర్థికంగా ఇబ్బందులో ఉన్న కుటుంబాలకు ఎంపీ దూరు రఘువీర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందిస్తామని ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగాల తిరుమల రెడ్డి, వేముల నాగయ్య, కుందనపల్లి సందీప్, గజ్జల లింగారెడ్డి, గుండ్రెడ్డి వెంకట్ రెడ్డి, కుందనపల్లి లింగయ్య, కుర్ర వెంకన్న, కంచి రమేష్, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు



పెండ్లిపాకల క్రీడా ప్రాంగణంలో కంపచెట్లు



క్రీడా ప్రాంగణంలో పశువుల కొట్టాలు

కొండమల్లేపల్లి : గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికితీసే విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రీడా ప్రాంగణాల్లో గ్రామీణ యువత ఆటలు ఆడడానికి లక్షలు వెచ్చించి సౌకర్యాల ఏర్పాటు చేశారు. కాని ఈ క్రీడా ప్రాంగణాల్లో మాత్రం ఎక్కడ చూసినా కంపచెట్లే దర్శనమిస్తున్నాయి. కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామ పంచాయతీలో ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలో పూర్తిగా కంపచెట్లు పెరిగిపోయి అస్తవ్యస్తంగా ఉంది. దీనికి తోడు ఈ క్రీడా ప్రాంగణంలో స్థానిక గ్రామీణ వాసులు పశువుల కొట్టాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రీడా ప్రాంగణాన్ని ఇక్కడ పని చేసే పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. గ్రామంలోని కొంత మంది పశువుల కొట్టాలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ వారిని మందలించిన దాఖలాలు లేవు. ఇప్పటికైన పై అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలలో కంపచెట్లను తొలగింపజేసి, పశువుల కొట్టాలను తొలగించి క్రీడా ప్రాంగణాలను వాడుకలోకి తీసుకొచేచ్చలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా మేశ్యానాయక్



మిర్యాలగూడ : బీజేపీ దామరచర్ల మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన డి.మేశ్యానాయక్ ఆదివారం ఎన్నికయ్యారు. ఈమేరకు మేశ్యానాయక్కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేశ్యానాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా పాటుపడ్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా, మండల పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాలేజ్ ఆఫ్ ఎక్స్లెన్స్కు విద్యార్థులు ఎంపిక



గౌతమ్



దుర్గా ప్రసాద్

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కాలేజ్ ఆఫ్ ఎక్స్లెన్స్(సీఓఈ) కళాశాలకు గౌతమ్, దుర్గాప్రసాద్లు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎంలు ఉమ్మడి సైదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యుత్తమమైన నీట్ పరీక్షలకు శిక్షణ ఇచ్చే దమ్మపేట కొత్తగూడెం కళాశాలకు తమ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన సాత్వికను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలో చేర్పించి చదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, స్వామి, లక్ష్మి, దశరథ నాయక్, శ్రీనివాస్, విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ తల్లి జాతర



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, డీఎస్పీ రాజశేఖర్రాజు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లెపల్లి బంగారు మైసమ్మ తల్లి జాతరను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఆయా మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, డీఎస్పీ రాజశేఖర్రాజులు అమ్మవారి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో రాణించాలి

నల్లగొండ టూటౌన్: జిల్లాకు చెందిన క్రీడాకారులు తైక్వాండో పోటీల్లో రాణించి జాతీయ స్థాయిలో సత్తా చాటాలని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ చీఫ్ ఎగ్జామినర్ జానకిరామ్ అన్నారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో నలగొండ పట్టణంలోని ఓల్డు విద్యాగ్రామర్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్టు ప్రమోషన్ పోటీల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. తైక్వాండో పోటీల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు క్రీడాకారులు పట్టుదల, క్రమశిక్షణతో నిరంతర శిక్షణ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు యూనిస్ కమాల్, అంబటి ప్రణీత్, నసీరుద్దీన్, సరయు, పవన్ కళ్యాణ్, రేష్మాగౌడ్, అభిరామ్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఓవర్ హెడ్ ట్యాంక్



సైడ్ రేలింగ్ సగం వరకు ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ మెట్లు

అడవిదేవులపల్లి : మండల ఉల్సాయిపాలెంలో ఏడేళ్ల క్రితం నిర్మించిన మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు ప్రమాదకరంగా మారింది. ఈ ట్యాంకు నిర్మించిన మెట్లకు సైడ్ రేలింగ్ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. అదే విధంగా ట్యాంకు పక్కనే ఏపుగా చెట్లు పెరిగి ట్యాంకు శుభ్రం చేసేందుకు వెళ్లేందుకు ఈ చెట్ల కొమ్మలు అడ్డు వస్తున్నాయి. ట్యాంకు పక్కనే ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

శ్రీలతకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అవార్డులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అత్యుత్తమ పురస్కారమైన రీజినల్ బెస్ట్ క్లబ్ అధ్యక్షురాలుగా, స్పీకర్ కాంటెస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంపా నాగేశ్వర్రావు అవార్డు అందజేశారు. అవార్డులతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

'చలో ఖమ్మం' కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : గిరిజన హక్కుల సాధనకు జూన్ 8న ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభ కరపత్రాన్ని మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోర్బోలి భాషను అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ భాషను కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్లో చేర్చాలని, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ను కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఈ రిజర్వేషన్ను 7.5 శాతం నుంచి 14శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్ఛిక సెలవు దినంగా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలన్నారు. ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుఉలు సైదానాయక్, రాష్ట్ర నాయకులు పాండునాయక్, కృష్ణానాయక్, శిరసాల శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్ తదితరులున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

వేములపల్లి : మండలంలోని సల్కునూరు క్రాస్రోడ్డు వద్ద గల శ్రీవిద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 1999- 2000, 2003- 04 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో గత స్మృతులను గుర్తు చేసుకోని సంతోషంగా గడిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకున్నప్పుడే కుటుంబసభ్యులకు, చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, వెంకన్న, గాదె శ్రీనివాస్రెడ్డి, శ్రీనివాసచారి, నాగయ్య, శ్రీనివాస్, అంజయ్య, మురళీ, విద్యార్థులు పాల్గొన్నారు.